వివేకానందుడి జీవితం ఆదర్శప్రాయం

జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, అంబేడ్కర్ చౌరస్తాల వద్ద నివాళులర్పించిన వివిధ పార్టీల నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు

హుస్నాబాద్: స్వామి వివేకానంద జీవితం నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తోందని మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత అన్నారు. పట్టణంలో గురువారం స్వామి వివేకానంద 160వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, కౌన్సిలర్లు కొంకట నళినిదేవి, పెరుక భాగ్యరెడ్డి, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, నాయకులు అయూబ్, అన్వర్ పాషా, చిట్టి గోపాల్‌రెడ్డి, కొంకట రవి, చిరంజీవి, విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

జగదేవ్‌పూర్(గజ్వేల్): మండలంలోని గొల్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో నివాళులర్పించిన వారిలో పీఆర్టీయూ మండలాధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, టీపీటీఎఫ్ మండలాధ్యక్షుడు శంకర్, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కిరణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ములుగు(గజ్వేల్): మండలంలోని తున్కిబొల్లారంలో నివాళులర్పించిన వారిలో ములుగు మండల పీఏసీఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేశ్‌గౌడ్, బీఆర్‌ఎస్ వైస్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఉపసర్పంచ్ నర్సింలుగౌడ్, వార్డు సభ్యుడు అశోక్, నాయకులు స్వరూపరెడ్డి, వెంకటేశ్‌గౌడ్, కనుకయ్యగౌడ్, నర్సింహారెడ్డి, రామకృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

చిన్నకోడూరు(సిద్దిపేట): చిన్నకోడూరులోని నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ మాణిక్యరెడ్డి, ఉపాధ్యక్షులు పాపయ్య, పీఏసీఎస్ చైర్మన్‌లు కనకరాజు, సదానందం గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్, సర్పంచ్ ఉమేష్ చంద్ర, ఎంపీటీసీలు శారద రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.


గజ్వేల్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, యువజన సంఘాల సభ్యులు

గజ్వేల్‌రూరల్: యువతకు దిక్సూచి స్వామి వివేకానందుడని, ఆయన చూపిన మార్గంలో యువత పయనించి దేశాభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి పిలుపునిచ్చారు. గజ్వేల్ పట్టణంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, జాతీయ యువజన అవార్డు గ్రహీత, యువజన సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేశబోయిన నర్సింలుతో పాటు యువజన, వివిధ రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాల నేతలు పూలమాలలు వేసి ఘనంగా జయంతిని నిర్వహించారు.

సిద్దిపేటఎడ్యుకేషన్: ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యనారాయణరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సుధాకర్‌రెడ్డి, అధ్యాపకులు శ్రీనివాస్, కనకచంద్రం శ్రీనివాస్‌రెడ్డి, అశోక్, రఘురాజ్, గంగాధర్, విజయభాస్కర్, రాజశేఖర్, రమేశ్, యూసూఫ్‌బాబ, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రికెట్, ఫుట్‌బాల్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో డీవైఎస్ఓ నాగేందర్, స్పోర్ట్స్ క్లబ్ కన్వీనర్ పాల సాయిరామ్, రాజు, సుభాష్‌చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.


సిద్దిపేటజోన్: నివాళులర్పిస్తున్న రాష్ట్ర నర్సింగ్ బోర్డ్ సభ్యులు సాయిరాం

దుబ్బాకటౌన్: స్వామి వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు రావాలని ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. గురువారం దుబ్బాక పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నివాళులర్పించి వారిలో కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు బాలేష్‌గౌడ్, ఎస్ఎన్ చారీ, సుభాష్‌రెడ్డి, ప్రవీణ్, వంశీ తదితరులు ఉన్నారు.


దుబ్బాకలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు


ములుగు(గజ్వేల్): తున్కిబొల్లారంలో..


చిన్నకోడూరులో..


హుస్నాబాద్‌లో..


నంగునూరు(సిద్దిపేట): వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం


సిద్దిపేటఎడ్యుకేషన్: యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో..


కోహెడ హైస్కూల్‌లో..


మద్దూరు(హుస్నాబాద్): నివాళులర్పిస్తున్న బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు దశమంతరెడ్డి

క్లుప్తంగా

పల్లెల అభివృద్ధికి ప్రత్యేక కృషి


పెద్దకోడూరులో క్షీరాభిషేకం చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, తదితరులు

చిన్నకోడూరు(సిద్దిపేట): సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక చొరవతో సిద్దిపేట నియోజకవర్గంలో పల్లెలకు మహర్దశ వచ్చిందని, బీటీరోడ్ల నిర్మాణంతో రైతులు, ప్రయాణికుల ప్రయాణం సులభతరంగా మారుతుందని జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ అన్నారు. గురువారం మండల పరిధిలోని పెద్దకోడూరులో బీటీరోడ్లకు నిధులు మంజూరు చేసినందుకుగాను సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుల చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావులకు మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మాణిక్యరెడ్డి, ఉపాధ్యక్షులు పాపయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచ్ లింగం, పీఏసీఎస్ చైర్మన్ కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు మాజీ సింగిల్ విండో డైరెక్టర్ రాజీనామా

అక్కన్నపేట(హుస్నాబాద్): మండల కేంద్రానికి చెందిన, మాజీ సింగిల్ విండో డైరెక్టర్, టౌన్ మాజీ అధ్యక్షుడు పిరేళ్ల లింగమూర్తి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్‌లో నెలకొన్న అరాచక పరిస్థితుల్లో బానిసగా బతకడం ఇష్టం లేక పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. పార్టీలో కులం, ధనం చూసి ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. కమిటీల నియామకంలో సీనియర్ల సూచనలు పాటించకుండా ఇష్టం వచ్చిన రీతిలో స్థానికంగా ఉండని వారిని నియమిస్తున్నారని ఆరోపించారు. నాతో పాటు మరికొంత మంది ఆయా గ్రామాల్లోని నాయకులు కూడా పార్టీకి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఇటీవల వచ్చిన నాయకుల వ్యవహారశైలి మారకపోతే అక్కన్నపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ ఖాళీ కావడం ఖాయమన్నారు.

కూడవెల్లిలో పూర్తయిన టెండర్లు


టెండర్లు వేస్తున్న ఆలయ సిబ్బంది

దుబ్బాకరూరల్: మండలంలోని కూడవెల్లి రామలింగేశ్వరాలయంలో గురువారం టెండర్లు పూర్తయ్యాయి. కొబ్బరికాయల విక్రయం - రూ.2లక్షల40వేలు, నూనె గురుగుల విక్రయం-రూ.6500, ప్యాలాలు, పుట్నాల విక్రయం-రూ.18500, ప్రసాదాల విక్రయం రూ.3లక్షల50వేలు, కొబ్బరికాయలు పోగు చేసుకొనుట రూ.28వేలు, కల్యాణ మండపం డెకరేషన్ రూ.1లక్ష70వేలు, పూల అలంకరణ, క్యూలైన్ బారికేడ్లు రూ.1లక్ష60వేలు, ఎలక్ట్రికల్ డెకరేషన్ రూ.45వేలు, క్లీనింగ్ పారిశుధ్యం, పరిశుభ్రత రూ.35వేలు, లెవలింగ్ రూ.29వేలు టెండర్లు దక్కించుకున్నారు. మొత్తం రూ.10లక్షల82వేలు ఆదాయం వచ్చిందని ఆలయ కార్య నిర్వహణాధికారి విశ్వనాథశర్మ తెలిపారు. గత సంవత్సరం కంటే ఎక్కువ వచ్చిందన్నారు.

ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

హుస్నాబాద్: కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ జన్మదినం సందర్భంగా పట్టణంలో గురువారం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యుడు కేడం లింగమూర్తి మాట్లాడుతూ.. ఉన్నతమైన కుటుంబంలో జన్మించిన ప్రియాంక గాంధీ ప్రజాసేవే ధ్యేయంగా పని చేస్తున్నారన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్రతో దేశాన్ని ఏకతాటి మీదికి తీసుకురావడానికి 3750 కి.మీ. పాదయాత్ర చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చందు, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండీ హస్సెన్, కౌన్సిలర్లు పద్మ, రాజు, లావణ్య, సరోజన, నాయకులు వెంకన్న, వెన్న రాజు, బిక్యా నాయక్ తదితరులు ఉన్నారు.

దివ్యాంగ బాలుడికి చేయూత

కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలోని రసులాబాద్ గ్రామానికి చెందిన నేరండ్ల హర్షవర్ధన్ అనే దివ్యాంగ బాలుడికి మనోచేతన స్వచ్ఛంద సంస్థ చేర్యాల ద్వారా వీల్‌చైర్, నిరమయా ఆరోగ్య బీమా కార్డు, బాలుడు చదువుకోవడానికి టీచింగ్, లర్నింగ్ మెటీరియల్, కొంత ఆర్థిక సాయాన్ని గురువారం అందించారు. ఈ సందర్భంగా మనోచేతన స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు చుక్క వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. భవిష్యత్‌లో హర్షవర్ధన్‌కు సహకారులు అందిస్తామని హామీ ఇచ్చారు.

మట్టిరోడ్లకు మహర్దశ


మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేటరూరల్: సిద్దిపేట రూరల్ మండలంలోని పలు గ్రామాలకు బీటీరోడ్ల నిర్మాణానికి రూ.10కోట్ల 33 లక్షల నిధులు మంజూరైనట్లు మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి మట్టిరోడ్లుగా ఉన్న సిద్దిపేట రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో మట్టిరోడ్లకు మహర్దశ రానుందన్నారు. మండలంలోని పుల్లూరు గ్రామం నుంచి రామంచ గ్రామం వరకు 3 కిలోమీటర్లు వెళ్లే దారి ఏళ్ల తరబడి మట్టిరోడ్లుగా ఉంది. బీటీరోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్ల మంజూరయ్యాయని, రాఘవాపూర్ మధిర గ్రామమైన ఇంద్రగూడెం నుంచి అప్పనపల్లి గ్రామం వరకు 3.5కిలో మీటర్ల బీటీరోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్ల 33 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. అదేవిధంగా చిన్నగుండవెల్లి గ్రామం నుంచి ఇర్కోడు గ్రామం వరకు 4.2 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.4కోట్లు మంజూరయ్యాయన్నారు. ఈ సందర్భంగా త్వరితగతిన పనుల టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు.

యాదవులను మోసగిస్తున్న ప్రభుత్వం

చిన్నకోడూరు(సిద్దిపేట): తెలంగాణ ప్రభుత్వం యాదవులను మోసగిస్తూ పబ్బం గడుపుతుందే తప్పా యాదవుల సంక్షేమానికి చేసింది శూన్యమని యాదవ సంఘం జిల్లా నాయకులు, కాంగ్రెస్ నాయకులు మీసం మహేందర్ ఆరోపించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. యాదవ, కుర్మ సంఘాలను వేరు చేసి విభజించి పాలించే సూత్రాన్ని పాటిస్తున్నారన్నారు. గొర్రెల పంపిణీ పేరుతో యాదవులను అన్యాయానికి గురి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు పరశురాములు, జయంత్, అజయ్, మల్లేశ్, గణేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

మద్దూరు(హుస్నాబాద్): దూళ్మిట్ట మండల కేంద్రంలో దూళ్మిట్ట స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి వరంగల్, మెదక్, కరీంనగర్ జిల్లాస్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలను జెడ్పీటీసీ కొండల్‌రెడ్డి సర్పంచ్ దుబ్బు దీపికవేణుగోపాల్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, ఉపసర్పంచ్ పోతురాజు మధు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

‘కంటి వెలుగు’ను విజయవంతం చేయండి

హుస్నాబాద్: ఈ నెల 18వ తేదీ నుంచి నిర్వహించే కంటి వెలుగు రెండో దఫా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత కోరారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో కంటి వెలుగు ట్రయల్ రన్ కార్యక్రమాన్ని చైర్‌పర్సన్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత వైద్య రంగంలో పెనుమార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. కంటి వెలుగు కార్యక్రమంపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, కౌన్సిలర్ కొంకట నళినిదేవి, మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సౌమ్య, కంటి వెలుగు వైద్య బృందం పాల్గొన్నారు.

మిరుదొడ్డి(దుబ్బాక): కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేసి విజయవంతం చేయాలని ఎంపీపీ గజ్జెల సాయిలు, జెడ్పీటీసీ సూకూరి లక్ష్మీలింగం, దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ నమిలె భాస్కరాచారి, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య కోరారు. మండల కేంద్రమైన మిరుదొడ్డిలోని పీహెచ్‌సీ కేంద్రంలో కంటి వెలుగు ట్రయల్ రన్ కార్యక్రమాన్ని గురువారం ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు తుమ్మల బాల్‌రాజు, మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లాల సత్యనారాయణ, వైస్ చైర్మన్ మల్లేశం, కోఆప్షన్ మెంబర్ అహ్మద్, పీహెచ్‌సీ డాక్టర్ సమీనా సుల్తానా, వివిధ గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

గజ్వేల్: కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఏర్పాటు చేయనున్న కంటి వెలుగు శిబిరాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ కంటి వెలుగును ప్రతిష్టాత్మకంగా భావించి చేపడుతున్న నేపథ్యంలో అవసరమున్నవారు తప్పనిసరిగా ఉపయోగించుకోవాలన్నారు. పట్టణంలోని కోటమైసమ్మ రోడ్డువైపున గల చాకలి అయిలమ్మ కమ్యూనిటీ భవనంలో ఈ శిబిరం ప్రారంభం కానుందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ విద్యాధర్, వైస్ చైర్మన్ జకీయొద్దిన్ తోపాటు కౌన్సిలర్లు పాల్గొన్నారు.


గజ్వేల్‌లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

చేర్యాల(సిద్దిపేట): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని పట్టణ కేంద్రంలో పకడ్బందీగా నిర్వహించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణి స్థానిక వైద్యులకు సూచించారు. గురువారం కంటి వెలుగు కార్యక్రమం కోసం కేటాయించిన స్థలాలను కమిషనర్ రాజేంద్రకుమార్, వైస్ చైర్మన్ రాజీవ్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. అనంతరం స్థానిక ఆస్పత్రిలో వైద్యులతో సమీక్ష నిర్వహించారు. ఆమె వెంట వైద్యులు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

మహిళల హక్కుల సాధనకు పోరాటం


పార్టీలో చేరిన వారితో కలిసి నినాదాలు చేస్తున్న అశోక్, తదితరులు

చేర్యాల(సిద్దిపేట): మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఐ అలుపెరుగని పోరాటం చేస్తుందని జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ అన్నాడు. గురువారం పార్టీ సిద్ధాంతాలు, పోరాటాలపై ఆకర్షితులై పట్టణ కేంద్రానికి చెందిన పొన్నబోయిన మమత, పొన్నబోయిన సిద్దవ్వ, చింతల లక్ష్మీతో పాటు పలువురు సిపిఐ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం అశోక్ మాట్లాడుతూ నాడు భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తికైపోరాడి రూపుమాపిన ఏకైకపార్టీ సిపిఐ పార్టీ అన్నారు. దున్నేవాడికే భూమి కావాలని 10లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిందని గుర్తుచేశారు. జైలు నిర్బంధాలను సైతం లెక్క చేయకుండా రాష్ట్ర సాధనకు సీపీఐ పోరాటం చేసిందన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారం, లైంగిక దాడులు వంటి పలు సమస్యలపై పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యుడు ఈరి భూమయ్య, పట్టణ కార్యదర్శి ఉడుగుల శ్రీనివాస్, డివిజన్ నాయకులు నర్సింహ్మాచారి, కిష్టయ్య, భద్రయ్య, దావూద్ మియా తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో గొప్ప పరివర్తన

ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

గజ్వేల్: పుస్తక పఠనం గొప్ప పరివర్తనకు బాటలు వేస్తుందని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సేయింట్‌మేరీస్ విద్యానికేతన్ పాఠశాలలో ‘ఇంటింటా గ్రంథాలయం’ పేరుతో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ పుస్తకాల్లో జ్ఞానమంతా ఇమిడి ఉన్నదని చెప్పారు. ప్రతి విద్యార్థి సెల్‌ఫోన్లకు దూరంగా ఉంటూ పుస్తక పఠనంపై మక్కువ పెంచుకోవాలని సూచించారు. ఇందుకోసం ప్రతి ఇంట్లో చిన్నపాటి గ్రంథాలయం ఏర్పాటు చేసుకోవాలన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ మాట్లాడుతూ.. విద్యార్థులు పుస్తకాల నేస్తాల్లా మారి జీవితంలో అనుకున్నది సాధించాలని పిలుపునిచ్చారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పుస్తక పఠనానికి అత్యంత ప్రాధాన్యతనిస్తారని, ఇదే క్రమంలో 33 జిల్లాల్లో గ్రంథాలయ సంస్థలను ఏర్పాటు చేశారని చెప్పారు. కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ మల్లేశం, మున్సిపల్ వైస్ చైర్మన్ జకీయొద్దిన్, పాఠశాల కరెస్పాండెంట్ ఇన్నారెడ్డి, డైరెక్టర్ థామస్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్ రాయప్ప, విజయపాల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

విద్యార్థుల స్వయంపాలన


స్వయం పాలనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని సికింద్లాపూర్ మండల పరిషత్ పాఠశాలలో గురువారం స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సతీశ్, ఉపాధ్యాయులు జ్యోతితో పాటు సర్పంచ్ జయవర్దన్‌రెడ్డి, ఎంపీటీసీ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్‌కు సేవా పురస్కారం


పురస్కారం అందిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

దుబ్బాక: వివేకానంద జయంతి సందర్భంగా దౌల్తాబాద్ మండలం ఇందూప్రియాల్ అంగన్‌వాడీ టీచర్ మహ్మద్ సుల్తానా ఉమర్‌కు గజ్వేల్ సేవా స్వచ్ఛంద సంస్థ సేవా పురస్కారాన్ని అందించి ఘనంగా సత్కరించింది. అంగన్‌వాడీ టీచర్‌గా ఉంటూనే సామాజిక సేవ చేస్తున్న సుల్తానా ఉమర్‌కు గురువారం ఎమ్మెల్సీ యాదవరెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ చేతుల మీదుగా సేవా పురస్కారాన్ని అందించారు.

ముగిసిన క్రీడాపోటీలు

చేర్యాల(సిద్దిపేట): పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఆధ్వర్యంలో నిర్వహించిన నేతాజీ జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ (క్రీడా పోటీలు) గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా పోటీల్లో విజేతలైన వారికి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్, ఆల్ ఇండియా విద్యార్థి బ్లాక్ రాష్ట్ర నాయకులు జోగిరెడ్డి, గవ్వ వంశీధర్‌రెడ్డి, కాంగ్రెస్ జెడ్పీ ఫ్లోర్‌లీడర్ గిరి కొండల్‌రెడ్డి, చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్‌లు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బీరన్న, బీఆర్‌ఎస్ ఆకునూరు గ్రామ శాఖ అధ్యక్షుడు పాల బాలరాజ్, కళాశాల ప్రిన్సిపాల్, పీఈడీ, పీఈటీలు, విద్యార్థి నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు ఆటల పోటీలు

సిద్దిపేటఎడ్యుకేషన్: ఆటో క్రెడిట్ కో–ఆపరేటివ్ సొసైటీని ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్లను ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు వారికి ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు సొసైటీ అధ్యక్షుడు, సిద్దిపేట స్పోర్ట్స్ క్లబ్ కన్వీనర్ పాల సాయిరామ్ చెప్పారు. మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలో నిర్వహించే ఈ పోటీలను ఓఎస్‌డీ బాల్‌రాజ్ టాస్ వేసి గురువారం ప్రారంభించారు. పోటీలు ఈ నెల 17వరకు కొనసాగుతాయని సమారు 300ల మంది పాల్గొంటారని వివరించారు. శ్రేయాభిలాషి ట్రస్ట్ సౌజన్యంతో ఆటో డ్రైవర్లకు క్రీడా దుస్తులను అందించారు.

గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

అక్కన్నపేట(హుస్నాబాద్): గ్రామాల అభివృద్ధికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎంపీపీ మాలోతు లక్ష్మి అన్నారు. గురువారం అక్కన్నపేట మండలం జనగామ గ్రామంలో ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ మంజూరు చేసిన రూ.5లక్షల నిధుల వ్యయంతో సీసీరోడ్డు నిర్మాణానికి ఎంపీపీ భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.

ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

సంక్రాంతి పండగ పురస్కరించుకొని గురువారం జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో పండగ సంబరాలు జరుపుకున్నారు. శుక్రవారం నుంచి పాఠశాలకు సెలవులు కావడంతో ముందుస్తుగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పండగ విశిష్టతను తెలియజేస్తూ ముగ్గుల పోటీలు నిర్వహించి, గాలి పటాలను ఎగురవేస్తూ విద్యార్థులతో కలసి సంబరాలు జరుపుకున్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. తెలంగాణ సంప్రదాయక వంటకాలతో కొన్ని పాఠశాలల్లో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు.


వర్గల్(గజ్వేల్): నెంటూరు స్కూల్‌లో భోగిమంటలు, కైట్‌ఫెస్టివల్‌లో విద్యార్థులు


మిరుదొడ్డి(దుబ్బాక): భోగి మంట చుట్టూ విద్యార్థులు, ప్రజాప్రతినిధుల ఆట పాట


దుబ్బాకటౌన్: విజేతలకు బహుమతులు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత


బెజ్జంకి(సిద్దిపేట): మోడల్ సూల్‌లో పతంగులు ఎగురవేస్తున్న విద్యార్థులు


ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): గంగిరెద్దుకు నవధాన్యాలు అందిస్తున్న డీసీపీ మహేందర్


ఇందూరు ఇంజినీరింగ్ కళాశాలలో..